# దేవరకద్ర మండలంలో పర్యటించిన కలెక్టర్



దేవరకద్ర మండలం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ పాఠశాల, పి హెచ్.సి, కె.జి.బి.వి ని, ఇందిరమ్మ ఇంటిని తనిఖీ చేశారు. పి.హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు దేవరకద్ర పి.హెచ్.సి.ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఓ.పి.రిజిస్టర్ పరిశీలించారు. ఈరోజు ఇప్పటివరకు 60 మంది ఓ.పి నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. ప్రతి నెల పి.హెచ్.సి లో నిర్వహించే ప్రసవాల గురించి అడిగారు. ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 12 జూలై 2025 పేజీలు : 10

## చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే
# కఠిన చర్యలు తప్పవు



రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 30 మంది బాలా కార్మికులను పట్టుకోగా అందులో 22 మంది బాలురు,08 బాలికలను ఆపరేషన్ ముస్కాన్ టీం

# వైద్య సేవ అతి పవిత్రమైనది

- కార్పొరేట్ కు దీటుగా సర్కార్ దవాఖాన
- గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం
- వైద్యులను దేవుడిగా భావించే నమ్మకాన్ని నిలబెట్టాలి
- మెడికల్ కళాశాలలకు అన్ని వసతులు కల్పిస్తాం
- గ్రామీణ వైద్యం బలోపేతానికి చర్యలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ అన్నారు.శుక్రవారం నాగర్కర్నూల్,కల్వకుర్తి నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,డాక్టర్ వంశీకృష్ణ,కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి పర్యాటక సంస్కృతిక శాఖల జూపల్లి కృష్ణారావు,రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ దామోదర రాజనర్సింహా లు పలు అభివృద్ధి



## జూరాలకు కొనసాగుతున్న వరద

ధరూరు

మహారాష్ట్ర, కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలతో ప్రియదర్శిని జూరాల జలాశయానికి వరద కొనసాగుతోందని పీజేపీ అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం 1.07 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. ప్రాజెక్టు 12 క్రస్ట్ గేట్లు ఎత్తి 79,740 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జెన్‌కో జల విద్యుత్ కేంద్రంలోని 11 యూనిట్ల నుంచి ఉత్పత్తి కొనసాగుతుందని.. ఇందుకోసం 29,220 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. నెట్టెంపాడుకు 750 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315, భీమా లిఫ్ట్%-%1కు 1,300, ఆవిరి రూపంలో 44, ఎడమ కాల్వకు 770, కుడి కాల్వకు 460, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 150, సమాంతర కాల్వకు 600, భీమా లిఫ్ట్%-%2కు 750 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 7.480 టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు.

# వైద్య సేవ అతి పవిత్రమైనది





- కార్పొరేట్ కు దీటుగా సర్కార్ దవాఖాన
- గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం
- వైద్యులను దేవుడిగా భావించే నమ్మకాన్ని నిలబెట్టాలి
- మెడికల్ కళాశాలలకు అన్ని వసతులు కల్పిస్తాం
- గ్రామీణ వైద్యం బలోపేతానికి చర్యలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**నాగర్ కర్నూల్ : జులై 11ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ అన్నారు.శుక్రవారం నాగర్కర్నూల్,కల్వకుర్తి నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,డాక్టర్ వంశీకృష్ణ,కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి పర్యాటక సంస్కృతిక శాఖల జూపల్లి కృష్ణారావు,రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ దామోదర రాజనర్సింహా లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేశారు.వెల్దండ నుండి శిరసనగండ్ల వరకు రూ.40కోట్లతో నిర్మించే బీటీ రోడ్డునకు శంకుస్థాపన, కొట్రా గేట్ నుండి తలకొండపల్లి వరకు సుమారు 22 కిలోమీటర్ల వరకు రూ:65 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు,కల్వకుర్తి పట్టణంలో రూ: 45.50 కోట్లతో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన,నాగర్ కర్నూర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ భవనాల ప్రారంభోత్సవం,నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి,ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు.వైద్య సేవల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా ఉండేలా అన్ని వసతులను కల్పించి,పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.జిల్లా కేంద్రం లోని ఉయ్యాలవాడ సమీపంలో 26 ఎకరాల్లో రూ: 180 కోట్లతో ఖర్చుతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవం, తో పాటు,235 కోట్ల రూపాయలతో 550 పడకల సామర్థ్యంతో అధునాతన వసతులతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జూపల్లి కృష్ణారావు, కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యేలు డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,డాక్టర్ వంశీకృష్ణ,కసిరెడ్డి నారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూతెలంగాణ ప్రజల అవసరాలు,వైద్య సేవలను దృష్టిలో పెట్టుకొని,అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వైద్య విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.వైద్యులను ప్రజలు దేవుడితో పోలుస్తారని,ఆ విధమైన నమ్మకాన్ని ప్రజలకు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.ఆసుపత్రులు మెడికల్ కళాశాలలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అందుకనుగుణంగానే అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించడంతోపాటు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని, మెడికల్ కాలేజీలో నిమ్స్, ఉస్మానియా స్థాయి వసతులు ఉండాలి,కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను తీర్చిదిద్దే ప్రయత్నం,ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేంద్రం,జిల్లాకు ఓ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనని తెలిపారు.నాలుగు ప్రధాన నగరాల్లో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, గత ప్రభుత్వం హయాంలో మెడికల్ కళాశాలలకు అవసరమైన సదుపాయాలను ,ప్రొఫెసర్లను, ఎక్యుమెంట్లను ఏర్పాటు చేయలేదని రానున్న సంవత్సరం రోజుల్లో రాష్ట్రంలో ఉన్న అన్ని వైద్య కళాశాలల్లో పూర్తి వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు.వైద్యులకు,వైద్య రంగానికి ఏ సమస్య ఉన్నా నేను సహకరిస్తానని ,క్వార్టర్లు,హాస్టళ్లు, డిజిటల్ తరగతులు కల్పించేందుకు చర్యలు, ఉపకార వేతనాలు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మెడికల్ కళాశాలకు 50 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థుల రవాణా సదుపాయానికి ఎలక్ట్రానిక్ బస్సును ఏర్పాటు చేస్థానని జూనియర్ వైధ్యులు తమ సొంత గ్రామాలను మరువవద్దని,గ్రామీణ స్థాయి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృత నిక్షయంతో పనిచేయాలని వైద్య విద్యార్థుల కల నేటితో నెరవేరిందన్నారు.రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలకు అవసరమైన ఏర్పాట్లను తన చారిటీ టెస్ట్ ద్వారా ఏర్పాటు చేస్తానని నాగర్ కర్నూల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 235 కోట్ల రూపాయలతో ఆసుపత్రిని నిర్మించడం నాగర్ కర్నూల్ ప్రజలు అదృష్టమని,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ప్రజల అవసరాలకు పరితపించే వ్యక్తి అని మంత్రి అభివర్ణించారు.వనపర్తి-జడ్చర్ల,మహబూబ్నగర్- మన్ననూరు రోడ్డును విస్తీర్ణపరిచేందుకు 140 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల మంజూరు మాత్రమే కాకుండా,పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా ప్రజలకు విద్య,వైద్యం అందించెందుకు అధిక ప్రాధాన్యతొ పనిచేస్తున్నామని,వైద్య విద్య అనేది కేవలం పాఠశాలలో చదివే కోర్సు మాత్రమే కాదు అది మనిషి జీవితాన్ని మార్చే విద్య.ప్రతి వైద్య విద్యార్థి లక్ష్యం,ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించడం కావాలని ఒక్క డిగ్రీతో వైద్యులు కాకుండా,నిజమైన సేవా భావంతో కూడిన వైద్యులు కావాలంటే,వారికి అనువైన శిక్షణ, సదుపాయాలు, వసతులు లభించాలని అన్నారుఅచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మెడికల్ కళాశాల,వైద్యశాల జిల్లాకే మకుటంగా మారనున్నదని,వైద్య ఖర్చులు చాలా పెరిగాయని వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ముందుకు రావాలని,సేవా దృక్పథంతో పనిచేయాలని,తాను ఒక వైద్యుడినేనని వైద్య వృత్తిలో ఉన్న గుర్తింపు సమాజంలో ఏ వృత్తిలో లేదని,జూనియర్ వైద్యులు వైద్య సేవతో ప్రజల మనసులు గెలుపొందాన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి,ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉషారాణి,గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాల పార్లమెంట్‌లలో మోడీ స్పీచ్

**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నమిబియా నుంచి ఢిల్లీ చేరుకున్నారు. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించారు ప్రధాని. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమిబియా దేశాల్లో పర్యటించిన మోదీ.. మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పర్యటనలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు ఆయన. ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగించారు. తాజా పర్యటనలో నమిబియా, ట్రినిడాడ్, ఘానాలో ప్రసంగించారు ప్రధాని మోదీ. నమిబియా పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్నారు ప్రధాని మోదీ.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీనే ఆ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. అయితే దీనిపై భాజపా హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ నుంచి మాత్రం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్-టొబాగో, నమిబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పలు పురస్కారాలు అందుకున్నారు.దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది.

## కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కోహెడ :** శనిగరం గ్రామం లో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యత్ తో ఇళ్ళను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందిం చారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాటి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు.

# శిశుమందిర్ పాఠశాలలో గోరింట ఉత్సవం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 11 (ప్రజా జ్యోతి):** ఆషాడమాసం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణవాడలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులు గోరింట పండుగను చేసుకోవడం జరిగింది. విద్యార్థులందరూ వివిధ రకాల ఆకృతులలో గోరింటాకును చేతులకు అలంకరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల బాలికా విద్యా ప్రముఖ్ శ్రీమతి శాంతాభాయి మాట్లాడుతూ వేసవికాలం నుండి వర్షాకాలం మారుతున్న తరుణంలో చల్లబడుతున్న శరీరానికి వేడిని జత చేసి వివిధ రకాల అనారోగ్యాల నుంచి గోరింటాకు కాపాడుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఆడపిల్లల అలంకారానికి గోరింట ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండదని గోరింటను గౌరీదేవిగా పూజించే సంస్కృతి సంప్రదాయం మన సనాతన ధర్మంలో ఉందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఆపరేషన్ చంద్రయాన్ 3 భారత్ మాతాకీ జై వంటి అక్షరాలు తమ చేతులపై అలంకరించుకొని వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా నిర్మించబడిన తరగతి గదికి పాఠశాల సమితి సభ్యులు చందాపురం శేఖర్ తమ వంతుగా రెండు సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. నేటి సమాజంలో ఎటు చూసినా అవినీతి హత్యలు దోపిడి దొంగతనాలు కుటుంబ విలువలను పాటించకపోవడం జరుగుతున్నాయని వాటన్నింటినీ నిలువరించాలంటే విద్యార్థులకు సంప్రదాయాలు సంస్కృతి విలువలు అతి ముఖ్యంగా కుటుంబ మానవీయ విలువలు నేర్పించాలని అది మన పాఠశాలలో జరగడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు కావలి వెంకటేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** జులై11: రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 30 మంది బాలా కార్మికులను పట్టుకోగా అందులో 22 మంది బాలురు,08 బాలికలను ఆపరేషన్ ముస్కాన్ టీం పట్టుకోవడం జరిగిందని వారిని సంరక్షణ గృహాలకు తరలించడం జరిగింది అని తెలిపారు.అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థులను స్కూల్లోకి పంపించడం జరుగుతుందని మరియు పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతాది అని తెలిపారు. నారాయణపేట జిల్లాలో ఎవరైనా 18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైందని దానిని అనుభవించటం ప్రతి పౌరుని యొక్క హక్కు అని కొంత మంది క్షనికావేశంలో కొందరు పిల్లలు తొందరపాటుతో చిన్న చిన్న విషయాలకి తల్లిదండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకుని కొంత మంది వారిని ప్రమాదకర పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా చిన్న పిల్లల్ని పనులకు పంపించిన, వెట్టిచాకిరి చేయించిన వారి సమాచారాన్ని ప్రజలు 1098 కి గాని లేదా112, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# జనాభా పెరుగుదల నియంత్రణతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య



**వనపర్తి ప్రతినిధి, జులై 11 (ప్రజా జ్యోతి):** జనాభా పెరుగుదల నియంత్రణతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య అన్నారు. జులై 11 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నిర్వహించిన ర్యాలీకి అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. చిన్న కుటుంబం, చింతలేని కుటుంబం, కాన్పుల మధ్య ఎడం, తల్లి బిడ్డల ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ సౌభాగ్యం అని ర్యాలీలో నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కాన్పుకు కాన్పుకు మధ్య ఎడమ ఉండాలని తెలియజేశారు. జనాభా పెరుగుదల నియంత్రణతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. బాధ్యత గల ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలతోపాటు, రక్తహీనత, గర్భస్రావం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి కుటుంబం ఒక్కరు లేదా ఇద్దరు సంతానంతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డిఎంహెచ్ వో శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్న కుటుంబం వల్ల కలిగే ప్రయోజనాలు, తల్లి బిడ్డ ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ బండారి శ్రీనివాసులు, వైద్యాధికారులు, నర్సింగ్ విద్యార్థులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి



**నాగర్ కర్నూల్ : జులై 11ప్రజా జ్యోతి** చారకొండ మండలంలో గురువారం రాత్రి కరెంట్ షాక్ రైతు మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. అంజయ్య తెలిపిన వివరాల మేరకు. రాంపూర్ గ్రామానికి చెందిన రైతు వెంకట నారి గౌడ్ (54) పత్తి చేనుకు నీరు పెట్టేందుకు వెళ్లాడు. స్టార్టర్లో ఉన్న విద్యుత్ వైర్ చేతికి తగలడంతో రైతు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమీపంలో ఉన్న రైతులు బాధితున్ని మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

## బీసీలకు 42 రిజర్వేషన్ల అమలుపై హర్షం వ్యక్తం చేసిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్..

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం..

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం..



**దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ అన్నారు. ఆయన శుక్రవారం ప్రజా జ్యోతితో మాట్లాడుతూ గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ కు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కోన రాజశేఖర్ తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యుత్ శాఖ ఎస్ఈ ఆకస్మిక తనిఖీలు

-లూస్ లైన్ లకు మరమ్మత్తు చేయాలి
-విద్యుత్ మీటర్లకు సీల్ వేయాలి

**నాగర్ కర్నూల్ : జులై 11(ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ఈ కె.వెంకట నర్సింహా రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో ఆకస్మికంగా తనికీ చేశారు.పట్టణంలోని రామాలయం వీధి,టీచర్స్ కాలనీ,నాగనూలు రోడ్డులోని గంధం బావి వద్ద, హౌసింగ్ బోర్డు నుండి ఎర్రగడ్డ కాలనీ,శ్రీనగర్ కాలనీ,వినోబా నగర్ తదితర ప్రాంతాలో గతంలో ఇండ్లు లేని సమయంలో ఏర్పాటు చేసి ఉన్న 11కెవి లైన్ ప్రస్తుతం ఇళ్ల మధ్యలో ప్రమాదకర పరిస్థితిలో ఉండడంతో వాటిని మార్చేందుకు ఎన్నో ఏళ్లుగా వినియోగదారులు,సామాన్యులు అధికారుల చుట్టూ తిరుగుతున్న విషయాన్ని గుర్తించి శుక్రవారం ఆ లైన్ పరిసరాలను పరిశీలించి అక్కడక్కడ వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించి వెంటనే సరి చేయాలని అధికారులను ఆదేశించారు.వినియోగదారులు వాడుతున్న విద్యుత్ మీటర్లకు సీల్ ఓపెన్ చేసి ఉండడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే జిల్లాలోని అన్ని మీటర్లకు సీల్ బిగించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 8712470915 ఫోన్ చేసి



సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు.వారి వెంట డిఈ ఆపరేషన్ శ్రీధర్ శెట్టి,టెక్నికల్ డిఇ రవికుమార్, విద్యుత్ ఉద్యోగులు రామచందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్,రమేష్ లు ఉన్నారు.

# జలశక్తి అభియాన్ కమిటీ పనుల పరిశీలన

**నాగర్ కర్నూల్ : జులై 11(ప్రజా జ్యోతి** కేంద్ర జల శక్తి అభియాన్ నోడల్ అధికారి ఆతర్వ పవార్ శుక్రవారం బిజినపల్లి మండల పరిధిలోని లింగసానిపల్లి, నంది వడ్డేమాన్ గ్రామాలలో 2023-24 సంవత్సరంలో చేపట్టి పూర్తిచేసిన పనులను సందర్శించారు. లింగస్వామి పల్లి గ్రామంలో చేపట్టిన కమ్యూనిటీ సోప్ పిట్ ను సందర్శించి ఉపయోగపడుతున్న విధానాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.తర్వాత వడ్డేమాన్ లో సూరయ్య కుంటను సందర్శించి కుంట నుండి తీసిన మట్టి రైతులకు ఉపయోగపడిందా లేదా అనే విషయాన్ని రైతులనుఅడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ సోప్ పిట్,కుంటలోన మట్టి తీయడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని అదేవిధంగా తీసిన మట్టి రైతు పొలాలలో వేయడం వల్ల భూములు సారవంతం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నుండి అడిషనల్ డి ఆర్ డి ఓ




రాజేశ్వరి, రాజేష్ కుమార్, క్రాంతి కుమార్, పవన్, మండల అభివృద్ధి అధికారి కతాలప్ప, ఏపీవో మల్లికార్జున్, ఈసీ రామ్మోహన్, రాజు, రమేష్, లింగారెడ్డి, ఫీల్డ్ అస్టెంట్, నాగేంద్రం, దేవదాసు రైతులు పాల్గొన్నారు.

# ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నారాయణపేట నియోజకవర్గం ప్రధానిది 11 జులై ( ప్రజా జ్యోతి)**

ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి. గద్వాల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 13 14 తేదీలలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవాజ్ సంఘం మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, అధ్యక్షులు సోఫీ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పార్క్ వద్ద ఆవాజ్ రాష్ట్ర మూడవ మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య కేంద్ర బిజెపి ప్రభుత్వం మతాలను సాకుగా చూపుతూ మత ఘర్షణలకు పూనుకుంటాందని ఘాటుగా విమర్శించారు. గత 40 ఏళ్లకు పైగా ఆవాజ్ ఏర్పడిన నాటి నుంచి మైనార్టీల సంక్షేమం కోసం పేదరికం నిర్మూలన కోసం నిరక్షరాస్యతను పారదోలెందుకు నిరుద్యోగం వెనుకబాటుతనాన్ని తరిమికొట్టేందుకు అనేక సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. వీటితోపాటు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగ హక్కుల సాధన కోసం విశాల ప్రాతిపదికన ఆవాజ్ పని చేస్తుందని తెలిపారు. కుల మత భేదాలు




లేకుండా అన్ని వర్గాలను సమానంగా ప్రతి ఒక్కరూ చూడాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ అనుభవించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణగారిన వర్గాల వెనుకబాటు తన్నాన్ని బిజెపి ఆసరాగా చేసుకొని బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గో రక్షణ పేరుతో మూక దాడులు జరుగుతున్నాయని, వాటిని వెంటనే ఎక్కడికక్కడ ఆపేయాలని హెచ్చరించారు. ఆవాజ్ మహాసభలకు కవులు కళాకారులు, కార్మిక ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు అందరూ మహాసభలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, ఈ పరిణామం సంతోషించేదగ్గ విషయమని తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలో మక్కా మసీదు నుంచి ఈనెల 13వ తేదీన భారీ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. 14వ తేదీన ప్రతినిధుల మహాసభ ఉంటుందని ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సద్దాం హుసేన్, షోబ్, ముబషీర్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

ఎస్సై నాగన్న



**దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి** సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై నాగన్న కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రజలు సైబర్ నెరగాళ్లు ఫోన్లు చేసినప్పుడు ఇటువంటి అకౌంటు నెంబర్ గాని పిన్ నెంబర్ గాని చెప్పరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే యువకులు కూడా వాహనాలు తీసుకుని వెళ్ళేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి అదేవిధంగా హెల్మెట్ తప్పక ఉండాలని అల లేకుంటే ఎక్కడ నుంచి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒకరు కూడా వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. తదుపరి ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,రిష్కరించాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జులై11(ప్రజాజ్యోతి ప్రతినిధి)** :పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.శు క్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు భూ భారతి,రేషన్ కార్డుల ధృవీకరణ,మీ - సేవ దరఖాస్తులు, ఎఫ్-లైన్ పిటిషన్లపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి ద్వారా భూమి వివాదాలు తగ్గి, రైతులకు, భూ యజమానులకు శాశ్వత న్యాయం జరగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. భూమి సమస్యలపై ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు.అన్ని దరఖాస్తులపై తదుపరి చర్యలకు ముందు త్వరితగతిన నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.అసైన్‌మెంట్ భూముల సమస్యలను పూర్తిగా పరిశీలించి, నివేదికను సమర్పించాలని అన్నారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల దరఖాస్తులను వెంటనే పూర్తిచేసి, అదనపు కుటుంబ సభ్యుల చేర్పు,అనర్హుల తొలగింపు ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. మీ సేవ దరఖాస్తులు, ఎఫ్-లైన్ పిటిషన్లు కొన్ని నిర్ణీత కాల పరిమితిని మించి పెండింగ్‌లో ఉన్న,వాటిని అత్యవసరంగా పూర్తిచేసి ప్రజలకు ఆలస్యం లేకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రామ్ చందర్,అన్ని మండల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కొరకే పోలీస్ షీ టీమ్స్

**గద్వాల జూలై11(ప్రజాజ్యోతి ప్రతినిధి):**ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల గద్వాల నందు శుక్రవారం షీ టీం ఇంచార్జ్ ఎస్సై తేజస్విని,షీ టీం సభ్యులు ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులకు లకు షీ టీమ్స్ విధులు,షీ టీమ్స్ అంటే ఏంటో తెలియజేసారు.షీ టీమ్స్ వారు మఫ్టీలో బయట తిరుగుతూ అందుబాటులో ఉంటారని చెప్పారు.సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని,కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా నడుచుకోవాలని హెచ్చరించారు.ఈవ్ టీజింగ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్,హరాస్మెంట్ మరియు మొబైలలో ఇంస్టాగ్రామ్ చాటింగ్ ద్వారా ట్రాప్పింగ్ లాంటి అంశం పై అవగాహనా కల్పించారు.స్కూళ్లలో,కళాశాలలో,బస్టాప్ ఇతర ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100కు



కాల్ చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు.అలాగే మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ వెంకటనరసయ్య,షీ టీమ్స్ సభ్యులు శేషన్న దివ్యవాణి,హన్మంతు , అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మక్తల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు

మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లు వర్తింపచేస్తారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులకు మరీ ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి భారీ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. గత అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో



ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రవి కుమార్,మండల అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కట్ట సురేష్,కోళ్ల వెంకటేష్,మామిళ్ళ కిష్టప్ప, మార్కెట్ డైరెక్టర్ లు రంజిత్ రెడ్డి, పయాజ్, మహేష్,బోయ వెంకటేష్,వాకిటి శ్యామ్,కల్లూరి గోవర్ధన్, వద్యాట్ రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులకు నోచుకోని కల్వర్టు

రెండు నెలలుగా పూర్తి చేయని అధికారులు

**ధన్వాడ (ప్రజా జ్యోతి) :**ధన్వాడ మండలం కేంద్రంలో మారుతీనగర్ వీధి కంసంపల్లి వెళ్ళే రహదారిలో కల్వర్టు పడిపోయి. ఇప్పటికీ 45 రోజులు అవుతుంది గత రెండు వరల్రకితం కాంగ్రెస్ నాయకులు కూడా సంఘటన స్థలం కి వెళ్లి తొందర్లోనే కల్వర్టు పూర్తి చేస్తాం అని కాకపోవడంతో టిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. నిత్యం కంసంపల్లి యమ్మొన్పల్లి గుమ్మఖల వెళ్ళే రహదారి కావడంతో జనాలకు ఇబ్బందిగా ఉంది అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టెం చిట్టెం పర్ణిక రెడ్డి గతంలో ధన్వాడ వచ్చినప్పుడు మా ఊరిలో ఎక్కడ ఏ సమస్య వచ్చిన పెండింగ్లో ఉండరాదు ఏ చిన్న సమస్య జరిగిన వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రజల ముందు ఆదేశాలు ఇచ్చారు నెలలు గడుస్తున్న కల్వర్టు నిర్మాణం చేయకపోవడం నిమ్మకు



నీరెత్తినట్లు తిరు ఉంది అని వాపోయారు గ్రామ పంచాయతీ కార్యదర్శి నీ వివరణ కోరగా గ్రామ పంచాయతీ లో నిధులు లేవని నిధులు మంజూరు అవ్వగానే మరమత్తులు పూర్తి చేస్తాం అని చెప్పుకొచ్చారు.

## వనపర్తి జిల్లాలో భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూలై 11 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేందుకు జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదకర పరిస్థితి ఏర్పడితే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 08545-233525, 08545-220351, ప్రజలు వానకు సంబంధించి ఎలాంటి అపాయకర పరిస్థితులు, నీటి ముంపు ప్రాంతాలు ఇతర సమస్యలపై వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నదని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 16న,ఉచిత కంటి చికిత్స శిబిరం

-రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి శివారెడ్డి



**నాగర్ కర్నూల్ :జూలై 11ప్రజా జ్యోతి** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులోని శోభ ఆప్టికల్ లో ఈనెల 16(బుధ వారం) ఉదయం 9గం.లకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పొరగల వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్నగర్ కి పంపించి ఉచిత ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ లను వెంట తెచ్చుకోవాలని, వివరాలకు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## హెచ్‌సీఏ స్కామ్.. రంగంలోకి ఈడీ

**హైదరాబాద్ :** హెచ్‌సీఏ వ్యవహారంపై ఈడీ దృష్టి సారించింది. హెచ్‌సీఏలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. హెచ్‌సీఏపై నమోదు చేసిన కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టు, కేసు వివరాలు, వాంగ్మూలాలు ఇవ్వాలని కోరింది. సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేయనుంది. కాగా.. హెచ్‌సీఏ స్కామ్‌పై ఓవైపు సీఐడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే ఈ స్కామ్‌కు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్ చర్లపల్లి జైలులో ఉండగా.. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత చంచల్‌గూడా మహిళా జైలులో ఉన్నారు. హెచ్‌సీఏలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ కూడా ఫోకస్

# కేటి దొడ్డి ఎం,జె,పి గురుకులంలో సరైన వసతులు లేవు

**బాత్రూమ్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు**

**గురుకులలలో మౌళిక సదుపాయాలు కల్పించలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం**

**కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులకు సరైనటువంటి వసతులు కల్పించాలి**

**బి ఆర్ ఎస్ కురువ పల్లయ్య**



**గద్వాల(ప్రజా జ్యోతి) జులై 11:**గద్వాల జిల్లా ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో ఉన్నటువంటి కేటి దొడ్డి మండల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ ను సందర్శించిన బిఆర్ఎస్వి గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అక్కడున్నటువంటి సమస్యను విద్యార్థుల ద్వారా తెలుసుకున్న అనంతరం కురువపల్లయ్య మాట్లాడుతూ,మహా జ్యోతి రావు పూలే గురుకులంలో సరైనటువంటి బాత్రూమ్స్ వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా గురుకుల విద్యార్థులు. గురుకులలపై నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్,విద్యార్థులకు బాత్రూమ్స్ టాయిలెట్స్ లేక చాలా ఇబ్బందిగా గురవుతూ అర్ధరాత్రి పూట కూడా కాంపౌండ్ దాటి బయటికి వెళ్లాల్సినటువంటి పరిస్థితి నెలకొంది అని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారని అన్నారు.అదేవిధంగా లోపల డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల భోజనం చేసేటప్పుడు నిలబడి చేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పరంగా సామాజిక అంశాలను బోధించాల్సినటువంటి పరిస్థితి ఉంది జనరల్ నాలెడ్జ్ పరంగా విద్యార్థులు చాలా వీక్ గా ఉన్నారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయితే కూడా గురుకులలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడం రేవంత్ రెడ్డి సర్కార్ కు సిగ్గుచేటు అన్నారు. గద్వాల జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని గురుకుల విద్యార్థులకు సరైనటువంటి వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్న కురువపల్లయ్య మరియు అంత మాత్రమే కాకుండా విద్యార్థులు కూడా మందుకు,డ్రగ్స్ కి అలవాటు పడకూడదు అని,వాటికి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని విద్యార్థులకు తెలిపారు. జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని చదివితే మనం భవిష్యత్తులో మీరు అనుకున్న గోలు చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహాదేవ్,యువరాజ్ ఇతరులు ఉన్నారు.

# బీసీ ప్రజలు మళ్ళీ మోసపోవద్దు

**రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది బొంబాయి తమాషా మాత్రమే...**

**శ్రీనివాస్**

**జిల్లా బీసీ సీనియర్ నాయకులు**



**నారాయణపేట ప్రతినిధి జూలై 11 ప్రజా జ్యోతి:** రాష్ట్ర క్యాబినెట్ పంచాయతీ రాజ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించేందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ ప్రజలు ఒక్కసారి చరిత్రను పునఃసమీక్షించాలని జిల్లా బీసీ సీనియర్ నాయకులు గవినోళ్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ వాస్తవం ఏమిటి? లి 2018లో రాష్ట్ర ఇందులో సెక్షన్ 9 ప్రకారం బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించింది. ఆ తర్వాత జూన్ 2018లో జీఓ నం.396 జారీ చేసి స్థానిక సంస్థలన్నింటిలోనూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలుచేయాలనింది. అయితే దీనిపై హైకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించి పోతున్నాయని పేర్కొంటూ ఈ జీఓను కొట్టేసింది. దీనిపై అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్ కు వెళ్లింది. అయితే సుప్రీంకోర్టు ఆమోదించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ వెనక్కి తీసుకుని, ఆర్డినెన్స్ 2/2018 జారీ చేసి బీసీలకు 22 శాతం రిజర్వేషన్ మాత్రమే కల్పించి పంచాయతీ ఎన్నికలు నిర్వహించిందదని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగాన్ని మరోసారి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తుంది. కానీ ఈ 42 శాతం రిజర్వేషన్ నిర్ణయం పునర్విచారణకు లోనవుతుంది అన్నారు. గత అనుభవాల ప్రకారం, ఇది న్యాయపరంగా నిలవబోదనే అభిప్రాయం న్యాయవాదులు, రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారాని అన్నారు. అందుకే బీసీ ప్రజలు మళ్ళీ మోసపోవద్దు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకువచ్చే ఈ విధమైన ఆర్డినెన్సులు కోర్టులో నిలవవు అన్నారు. నిజమైన బీసీ సంక్షేమం, రాజకీయం పరిరక్షించాలంటే 9 వ షెడ్యూల్ మాత్రమే శరణ్యం అన్నారు

# శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు



**మల్దకల్ జూలై 11(ప్రజా జ్యోతి డివిజన్):**ఆషాడమాస శుక్రవారం సందర్భంగా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత దేవాలయం లో అమ్మవారికి మల్దకల్, గట్టు మండలం నుండి ఆర్యవైశ్యులు వడి బియ్యం పోసి సారెలు సమర్పించారు.అనంతరం కుంకుమార్చన,పల్లకి ఉయ్యాల సేవ చేశారు.ఈ కార్యక్రమాలకు అర్చకులు రవి, ప్రద్యుమ్న ఆధ్వర్యంలో జరగగా,అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఇల్లూరు నాగరాజు, బాదాం శ్రీనివాసులు,మనసాని నాగరాజు, నరహరి వెంకటేష్, ఇల్లూరు పద్మజ అశోక్ ,పళ్ళ నరసింహయ్య,గణేకల్ వీరేష్, లక్ష్మయ్య తాటికుంట పల్ల వెంకటేష్, సోమశేఖర్, పళ్ళ నర్సింహయ, గంగాధర్, మనసాని అశోక్, ఎన్ వెంకటేష్,గుబ్బ వెంకటేశు, గంగాధరు, నరహరి శ్రీనివాసులు, ప్రదీప్, చంద్రశేఖర్, ఇల్లూరు కిరణ్ తదితరులు హాజరు అయ్యారు.

## స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ వాహనాల యజమాన్యులు

**బస్సులు సీజ్ అయిన కూడా మారని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల తీరు**

**మా పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు?**




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 11:స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ వాహన** యాజమాన్యాలు.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ లో ఓ ప్రవేట్ వాహనం టాటా మ్యాజిక్ లో స్కూల్ విద్యార్థులను స్కూలుకు తీసుకుపోయే క్రమంలో ప్రజలు ప్రయాణించే ఏ వాహనంలో అయినా పెట్రోల్,డీజిల్,గ్యాస్ లాంటి పేలుడు పదార్థాలు తరలించరాదని ప్రభుత్వం నిషేధించడం జరిగింది.అయితే ఓ ప్రవేటు స్కూల్ మ్యాజిక్ ఆటో పై గ్యాస్ సిలిండర్ తో పాటు విద్యార్థులను స్కూల్ కు తీసుకురావటం నేరం.ఇటువంటి ప్రవేటు స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటం చాలా తప్పు,ఏదైనా జరగరాని సంఘటన జరిగిన తర్వాతనే అధికారులకు గుర్తుకొస్తుందా?మా పిల్లలకి ఏమైనా అయితే ఎవరూ బాధ్యులు అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.ఇటీవల స్కూల్ బస్సులు సీజ్ అయినా కూడా వారి తీరు మారని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని,గ్యాస్ సిలిండర్ తీసుకెళ్తున్న ప్రవేట్ వాహన యజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

**సిద్దిపేట :** గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ ఆవర్, లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని

# దేవరకద్ర మండలం లో పర్యటించిన కలెక్టర్

**- ప్రభుత్వ పాఠశాల, కె.జి.బి.వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, పి హెచ్.సి తనిఖీ**



మహబూబ్ నగర్ జులై 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) దేవరకద్ర మండలం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ పాఠశాల, పి హెచ్.సి, కె.జి.బి.వి ని, ఇందిరమ్మ ఇంటిని తనిఖీ చేశారు. పి.హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు దేవరకద్ర పి.హెచ్.సి.ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఓ.పి.రిజిస్టర్ పరిశీలించారు. ఈరోజు ఇప్పటివరకు 60 మంది ఓ.పి నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. ప్రతి నెల పి.హెచ్.సి లో నిర్వహించే ప్రసవాల గురించి అడిగారు. ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగారు. మందుల కొరత లేదని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి దేవరకద్ర మున్సిపాలిటీ 5, 11 వార్డులలో కలెక్టర్ "డ్రైడే" కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ వార్డులలో నివాసం ఉన్న ప్రజలకు డ్రై డే పాటించాలని ప్రతి ఒక్కరు తమ ఇంటిని, ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల ద్వారా వ్యాధులు నివారించవచ్చని అన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త వేయవద్దని, నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. దేవరకద్ర మండలం మినుగోనిపల్లి శివార్లో ప్రభుత్వ స్థలం పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశాల తరగతి గది,సౌకర్యాలు పరిశీలించారు పాఠశాల లో క్లాస్ రూం ఒకటే ఉందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందిస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పై తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేవరకద్ర మండలం వినుగొనిపల్లి లో జిల్లాలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారు విజయతో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని కలెక్టర్ అడిగారు. 466 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారురాలు కలెక్టర్ కు తెలిపారు. లబ్దిదారురాలు విజయ తో పాటు ఇందిరమ్మ ఇంటిని, లోపల వంట గదిని పరిశీలించి మీ ఇల్లు చాలా బాగుందని కలెక్టర్ అన్నారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా ఇప్పటివరకు నాలుగు లక్షల వచ్చాయి ఇల్లు మొత్తం కంప్లీట్ కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడిగారు. 6 లక్షలు అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు జిల్లాలో మొదటగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయిందని, ఎలా ఉందని విజయను కలెక్టర్ అడిగారు. "చాలా ఆనందంగా ఉంది మేడం ఒకప్పుడు నేను గుడిసెలో ఉండేవారం, ఇప్పుడు స్వంతగా ప్రభుత్వం ద్వారా నిర్మించుకున్న ఇందిరమ్మ సొంత ఇంటిలో ఉన్నాను మాటల్లో చెప్పలేని ఆనందం విజయ వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఇంకా బిల్లులు రావాలా అని అడిగింది, ఇంటి నిర్మాణం పూర్తి చేసిన తర్వాత బిల్లు ఒకటి రావాలి అని చెప్పింది అధికారులు యాప్ లో అప్ లోడ్ చేసినట్లు,బిల్లు వస్తుంది అని తెలిపారు. కె.జి.బి. వి .తనిఖీ దేవరకద్ర మండలంలో కె.జి.బి. వి తనిఖీ చేశారు ఎనిమిదవ తరగతి గది కి వెళ్లి విద్యార్థినులతో బోధన పాఠశాలలో మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజనం పై మాట్లాడారు. స్టోర్ రూమ్, వంట గదిని, మధ్యాహ్న భోజనం ఆహారం ను పరిశీలించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి అని సూచించారు.కార్యక్రమం లో తహశీల్దార్ మండల అధికారులు అన్నారు.

# జాబ్ మేళా లో 50 మంది ఎంపిక




**మహబూబ్ నగర్ జూలై 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబ్ నగర్ 11-07-2025 న ఉద్యోగ మేళ నిర్వహించడం జరిగింది. ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబ్ నగర్ లో టి యస్ కె సి సౌజన్యంతో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తేదీ 11-07-2025 జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది. ఈ ఉద్యోగ మేళ లో భాగంగా మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ నుండి టెక్ మహీంద్రా, స్టార్ టెక్, ముత్తూట్ ఫైనాన్స్, ఎస్బిఐ బ్యాంక్,వైసీస్ క్లౌడ్ టెక్నాలజీస్ కంపెనీలు పాల్గొనగా 200 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగింది. 50 మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగింది. వైసీస్ క్లౌడ్ టెక్నాలజీస్-13, టెక్ మహీంద్రా-07, ఎస్బిఐ లైఫ్-14, ముత్తూట్ ఫైనాన్స్-16 మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ కళాశాలకు వచ్చినటువంటి హెచ్ఆర్లను అభినందిస్తూ ఇదే విధంగా కళాశాలలో జాబ్ మేళాలు కండక్ట్ చేస్తూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరుతూ ఈ ఉద్యోగమేలలో ఎంపిక కాబడినటువంటి అభ్యర్థులను అభినందిస్తూ ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మా అనురాధ, అమీనా ముంతాజ్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జే.శ్రీదేవి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు మరియు టి ఎస్ కే సి మెంటర్ పి.స్వరూప, అదేవిధంగా మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ట్రైనర్ ఫయాజ్, కంపెనీలకు సంబంధించినటువంటి హెచ్ ఆర్ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల హాజరును ప్రతి రోజు ఫేషియల్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా క్యాప్చర్ చేయాలి



**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.**

**మహబూబ్ నగర్ జూలై 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరును ప్రతి రోజు ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా క్యాప్చర్ చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో వెబ్ఎక్స్ ద్వారా ఎంఈవో లు, హెడ్ మాస్టర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, ఎస్.ఓ. లతో ఏర్పాటు చేసిన వెబ్ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఫేషియల్ రికగ్నిషన్ యాప్ అటెండెన్స్ ద్వారా విద్యార్థుల హాజరును ప్రతి రోజు విధిగా నమోదు చేయాలని. విద్యార్థుల హాజరు శాతం జిల్లాలో చాలా తక్కువగా ఉందని, ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్ లో మొబైల్ నెట్వర్క్ రాకున్నా విద్యార్థుల హాజరును నమోదు చేయవచ్చని, ఇంటర్నెట్ వచ్చిన తర్వాత ఆటోమేటిక్ గా డేటా అప్లోడ్ అవుతుందని, నెట్వర్క్ సాంకేతిక సమస్యల సాకుతో విద్యార్థుల అటెండెన్స్ ను నిర్లక్ష్యం వహించ రాదని స్పష్టం చేశారు స్కూల్ లో అటెండెన్స్ నమోదు చేయడం, హెడ్ మాస్టర్ల బాధ్యత అన్నారు. ఖచ్చితంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు అమలు చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత విద్య శాఖ కార్యాలయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు, యూనిఫాం వచ్చాయా అని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కంప్యూటర్లు పని చేసేలా చూడాలని, పాఠశాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన చోట పునరుద్ధరణ కోసం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు టాయిలెట్స్ లేని, రిపేర్లు ఉన్న వాటి వివరాలు జిల్లా విద్యా శాఖ అధికారి కి తెలియజేయాలని. విద్యార్థులకు అందించే ఆహారాన్ని గ్యాస్ సిలిండర్ ను వాడి తయారు చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు వేడి ఆహారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు అక్షరమాల, గుణింతాలు, వర్ణమాల నేర్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలు వచ్చాయా అని సంబంధిత ఇంటర్మీడియట్ అధికారిణి కి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో రిపేర్ల కోసం డబ్బులు మంజూరు అయ్యాయని, ఏమైనా రిపేర్లు వుంటే చేయించుకోవాలని కలెక్టర్ అన్నారు. సిసి టీవీ లను ఇన్స్టలేషన్ చేయించుకోవాలని, ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజ్ వంద శాతం నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేజీబీవీ లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు హెల్త్ చెకప్ లు ఆర్.బి.ఎస్.కే. ద్వారా ఎన్ని చోట్ల చేశారని ప్రిన్సిపల్స్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమ శిక్షణ, మంచి అలవాట్లను వ్యక్తిగత పరిశుభ్రత టీచర్లు వారికి నేర్పించాలని, విద్యార్థులకు వడ్డించే ఆహారం వేడిగా, మెనూ ప్రకారం వడ్డించాలని కలెక్టర్ ప్రిన్సిపల్స్ ను, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, బీసీ వెల్ఫేర్ అధికారిణి ఇందిరా, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి.సునీత సి.ఎం.ఓ. బాలు యాదవ్, ఎ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, ఆర్.సి.ఓ లు, డి.సి.ఓ లు, ఎంఈవో లు, ఎస్.ఓ లు, హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.